భారంగా లారీల నిర్వహణ

త్రైమాసిక పన్ను పెంపుతో ఇక్కట్లు- డీజల్ మోత, హరిత పన్ను బాదుడు అదనం- నష్టాల బాటలో రవాణా రంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్లలో రవాణా అధికంగానే ఉంది. ఇక్కడ సుమారు వెయ్యి వరకు లారీలు రవాణా రంగంలో నడుస్తున్నాయి. ముఖ్యంగా సిమెంటు రంగం, నాపరాయి పరిశ్రమలపై ఆధారపడి రవాణా వాహనాల ద్వారా వేలాది మంది జీవనం కొనసాగిస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా లారీల యజమానులు లారీల మాట అటుంచి నష్టాల ఊబిలో కూరుకుపోతున్న విషయం జగద్విదితమే. కరోనా సమయం నుండి నేటి వరకుడీజల్ ధరల పెంపుతో రవాణా రంగం కుదేలైంది. డీజల్ ధరలకు అనుగుణంగా బాడుగలు పెరగకపోవడంతో లారీల యజమానులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. హరిత పన్ను భారంగా మారింది. కొత్తగా త్రైమాసిక పన్ను పెంపు అమలులోకి వచ్చింది. సరుకు రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను 30శాతం మేర పెరిగింది. ఫలితంగా ఈ రంగంపై ఆధారపడిన వేలాది మంది ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లాలో ఎర్రగుంట్లతో పాటు ప్రొద్దుటూరు, కడప ప్రాంతాల్లో లారీల సంఖ్య అధికంగా ఉంది. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు చెందిన సరుకుతో పాటు సిమెంటు, నాపరాయిని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుంటాయి. లారీల యజమానులు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ద్వారా రుణం పొంది వాటిని నడుపుతున్నారు. కరోనా నేపథ్యంలో రెండేళ్ల పాటు అవి రవాణాకు నోచుకోకపోవడంతో వాటి రుణాలకు సంబందించిన కంతులు కట్టలేక చాలా మంది యజమానులు లారీలను వదులుకున్న ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. మరికొందరు తెచ్చిన అప్పులు చెల్లించలేక యావద్ ఆస్తిని అమ్ముకున్న వారు కూడా ఉన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడ డీజల్ ధరలు అధికంగా ఉండడం గమనార్హం. డీజల్ ధరలో ఉన్న వ్యత్యాసంతోనే భారీగా నష్టపోతున్నారని చెప్పవచ్చు. డీజల్ ధరలను అమాంతం పెంచుతూ పోతున్న ప్రభుత్వాలు బాడుగ కిరాయిని పెంచకపోవడం వాటి యజమానులకు షరాఘాతంగా పరిణమించింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 30శాతం మేర త్రైమాసిక పన్ను పెంచడం లారీల యజమానులకు గోరుచుట్టుపై రోకటిపోటులా మారింది. పెరిగిన పన్నుల మేరకు ఆరు టైర్ల లారీలకు సంబందించి పాత పన్ను రూ.3940గా ఉండగా కొత్త పన్ను రూ.4790, పది టైర్లు రూ.6580 ఉండగా ప్రస్తుతం రూ.8390, అలాగే 12 టైర్లు రూ.8520 ఉన్న దానిని రూ.10,910గా నిర్ణయించారు. అలాగే 14 టైర్లు రూ.10,480 ఉండగా దీనిని రూ.13,430కి, 16 టైర్లు రూ.11,980 ఉన్న దానిని రూ.15,590కి మారింది. అలాగే హరిత పన్ను రూపంలో కూడా లారీలపై భారం ఎక్కువగా పడనుంది. గతంలో వీటికి ఏడేళ్లు దాటితే ఏడాదికి రూ.200 వసూలు చేసేవారు. ఇప్పుడు భారీగా పెరిగాయి. 16టైర్లు ఉన్న లారీ ఏడేళ్ల తరువాత హరిత పన్ను కోసం వెళితే..పదేళ్లలోపు ఏడాదికి రూ.7795 చెల్లించాలి. ఇదే లారీ పదేళ్ల నుండి 12ఏళ్లలోపు అయితే ఏడాదికి రూ.15590 చెల్లించాలి. 12ఏళ్ల నుంచి 15ఏళ్లలోపు అయితే ఏకంగా రూ.31,180 చెల్లించాల్సి ఉంటుంది. ఇలా లారీలపై ఆయా పన్నులు రెట్టింపు చేస్తున్న కారణంగా ఈ రంగం నష్టాల బాట పయనిస్తోందని చెప్పవచ్చు.

కళాక్షేత్రం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పెద్దముడియం: జమ్మలమడుగులో కళాక్షేత్రం ఏర్పాటు చేయాలని కళాకారులు కోరుతున్నారు. కళాక్షేత్రాలులేని కారణంగా వాటిపై ఆధారపడి జీవనం సాగించే ఎంతో మంది కళాకారులు నిరాశ్రయులయ్యారు. పండితులు మొదలుకుని పామరుల వరకు సంగీతమంటే ఎంతో మక్కువ. ఎంతసేపు మాధ్యమిక ప్రసారాల వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. పౌరాణిక, చెక్కభజన, కోలాటం, పండరి భజన వంటి కళారంగంలో ఎంతో మంది కళాకారులు అందెవేసిన చేయిగా పేరుతెచ్చుకున్నారు. నేటి పరిస్థితి చూస్తే నానాటికి కళారంగం అంతరించిపోతోంది. ఎంతో మంది కళాకారులు వారిలోని కళానైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు తపన పడుతుంటారన్నారు. ఈ ప్రాంతంలో రంగస్థల నాటకాలు నిర్వహించాలంటే సుదూర ప్రాంతాల నుంచి నటీనటులను పిలిపించుకోవాల్సి పరిస్థితి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ఈ ప్రాంతంలో కళాక్షేత్రాలు ఏర్పాటు చేస్తే ఎంతో మంది కళాకారులు వారి కళానైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు వీలుంటుందని, ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని కళాకారులు కోరుతున్నారు.

భారమవుతున్న వంట గ్యాస్ ధరలు

విశాలాంధ్ర-పెద్దముడియం: కేంద్ర ప్రభుత్వం పదేపదే పెంచుతున్న వంట గ్యాస్ సిలెండరు ధరలు పేదలకు భారమవుతున్నాయి. బీజేపీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటికీ సుమారు 8సార్లు గ్యాస్ సిలెండరు ధరలు పెంచారు. పెరిగిన ధరలతో వంట గ్యాస్ సిలెండరును కొనుగోలు చేయాలంటే పేదలకు కష్టమవుతోంది. గ్యాస్ సిలెండరు కొనలేని పేదలు తిరిగా కట్టెల పొయ్యినే ఆశ్రయిస్తున్నారు. బీజేపీ అధికారం చేపట్టే నాటికి సిలెండరు ధర రూ.700లు ఉండేది. ఇప్పుడు అదే సిలిండరు ధర సుమారు రూ.1100లపై బడి చెల్లించాల్సి వస్తోందని పేదలు వాపోతున్నారు. పైగా మున్ముందు గ్యాస్ సిలెండరు ధర మరెంత పెరుగుతుందోనని మధ్యతరగతి, సామాన్యులు, పేదలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వంట గ్యాస్ ధరలు మునుపటి వలే ఉండేలా తగ్గించాలని యావన్మంది పేదలు కోరుతున్నారు.

దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వంపై వ్యతిరేకత

విశాలాంధ్ర-పెద్దముడియం: దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేక ఎదురవుతోందని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి ఎన్నడూ లేని విధంగా నిత్యావరాలు, వంటగ్యాస్, పెట్రో, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. సామాన్యులు కొనుగోలు చేయలేని స్థితికి ధరలు పెరిగాయన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇవే కాకుండా ఏ వస్తువు కూడా కొనలేని స్థితి ఏర్పడుతందన్నారు. అదే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ సిలెండరు ధర రూ.500లకే విక్రయిస్తామని తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల కాలంలో భారత్‌జోడో యాత్రం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పాదయాత్రలో స్పష్టమైన హామీనిచ్చారన్నారు. అలాగే ప్రతి రైతుకు రూ.3లక్షల వరకు రుణమాఫీ కూడా ఉంటుందన్నారు. మొత్తంమీద ధరలను విపరీతంగా పెంచిన మోదీ ప్రభుత్వానికి రాబోవు కాలంలో పతనం తప్పదని వెల్లడించారు.

కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం

విశాలాంధ్ర-పెద్దముడియం: వైఎస్సార్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆ పార్టీ నాయకులు సుబ్రమణ్యం, అమర్ నాథరెడ్డి, ఉత్తన్నలు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే విభజన అంశాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయన్న ఆశ ప్రజల్లో ఉందన్నారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టీడీపీ, వైసీపీ రెండు పార్టీలు విభజన అంశాల గురించి పట్టించుకోలేదన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం విభజన అంశాలను పక్కనబెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుంది, ఈ విషయం ప్రజలకు కూడా తెలుసన్నారు. ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌కు మంచిరోజులు వస్తాయని వారు ధీమావ్యక్తంచేశారు.

పెంచిన రవాణా పన్నులు తగ్గించాలి :ఏఐటియుసి

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశంలో ఏ రాష్టలలో లేని విధంగా పెట్రోలు,డీజిల్ లపైన అత్యధిక శాతంలో సెస్సు విధిస్తూ,రవాణా రంగంలో త్రైమాసిక పన్నులు ఇబ్బడి ముబ్బడిగా పెంచి బారాలు మోపుతున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గిన్నీస్ బుక్ రికార్డుల సరసన చేర్చాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా సూచించారు. గురువారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ సరుకు రవాణా వాహనాలపై త్రైమాసిక పన్నులు పెంచడంతో నిత్యావసర వస్తువులు బియ్యం, బ్యాడలు,నూనె తదితర వస్తువుల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నందున పన్నులు పెంచడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 30% పెరిగిన త్రైమాసిక పన్నులతో వాహన యజమానులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరోనా కాలంలో లక్షలాదిమంది ఉపాధి కోల్పోయి అప్పుల పాల య్యారని ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రవాణా రంగాన్ని మళ్లీ సంక్షోభంలోకి నెట్టివేసేందుకు భారీగా పన్నులు పెంచడం సరైనది కాదన్నారు. త్రైమాసిక పన్నులు తగ్గించేందుకు రవాణా కార్మికులు చేసే ఆందోళనకు ఏఐటీయూసీ సంపూర్ణమైన మద్దతు తెలిపి ఆందోళనలో ముందు వరసలో ఉండి భాగస్వామ్యం అవుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూ జిల్లా కార్యదర్శి కే లింగన్న పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి :చైర్మన్ విశ్వనాథరెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సహకారంతో అన్ని విధాలా కృషి చేస్తానని మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో పాలకమండలి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి పాలక మండలి సభ్యులు సహకారం తప్పనిసరి అని అన్నారు. మార్కెట్ యార్డులో యిచ్చిన టార్గెట్ కు మించి ఆర్థికంగా ముందున్నామని అన్నారు. అదనపు షెడ్డులు ఏర్పాటు చేసి కూరగాయల మార్కెట్ ఏర్పాటు కు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి ప్రజలకు చేరువగా మార్కెట్ ను వినియోగించు కోవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. రాయలసీమ లోనే లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ మూడవ స్థానంలో ఉన్నదని రాబోయే రోజుల్లో మొదటి స్థానంలో ఉంచడానికి ప్రయత్నిస్తానని అన్నారు. వ్యాపారస్తుల కు అనుకూలంగా ఉండడానికి గాలివీడు టౌన్ ప్రాంతంలో గోడౌన్ లు ఏర్పాటుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రిజర్వేషన్ పాస్ చేయిస్తామని అన్నారు. మార్కెట్ యార్డ్‌లో ఉన్న రూ. 36 అక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. పశువులు సంత ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎడి జయరానీ, సరస్వతి పల్లె సింగల్ విండో ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి, రామాపురం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అయోధ్య పురము నాగభూషణ్ రెడ్డి, ఎంపీటీసీ సూరం వెంకటసుబ్బారెడ్డి, ఏపీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, ఇంఛార్జి మార్కెట్ కమిటీ సెక్రెటరీ మధన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-వేముల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ గోవిందరెడ్డి ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజల తాగునీటి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తిచేశారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఐ ధనుంజయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల : ఈ నెల కడప నగరంలో 25,26,27 తేదీలలో నిర్వహించనున్న రాయల సీమస్థాయి వైద్య విజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టరు విజయ ప్రసాద్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు వెంకటరాములు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురు వారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా తరగతులకు వందలాది మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యార్థులకు సైద్ధాంతిక శాస్త్రీయ విజ్ఞానం కొరవడుతోం దన్నారు. చరిత్ర రుజువైన అంశాలను తొలగించి పాలక ప్రభుత్వాల ఆశాస్త్రీయభావజాలాన్ని నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబు, అరుణ్‌కుమార్, శివతేజ, గంగరాజు, మిద్దె మురళీ పాల్గొన్నారు.

పంటమార్పిడి విధానాన్ని అవలంబిస్తాం

విశాలాంధ్ర-పెద్దముడియం: వ్యవసాయరంగం తరహాలో రాజకీయాల్లోనూ పంటమార్పిడి విధానాన్ని అవలంబిస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒకటో దపా పంట సాగు చేసిన తర్వాత లాభాలో లేక నష్టాలో రైతు ఆలోచించరన్నారు. ఎటు తిరిగి పంట మార్పిడి చేయాలన్న ఆలోచన రైతుకు కలుగుతుందన్నారు. అదే తరహాలలో రాజకీయంగా కూడా ఒకపార్టీకి సుదీర్ఘకాలంపాటు అదికారమివ్వరన్నారు. ప్రజలు కూడా మార్పు కోరుకుంటారన్నారు. ఈ విధంగా ఆలోచిస్తే బిజెపి అధికారం చేపట్టి పదేళ్లు పూర్తవుతుందన్నారు. పంటమార్పిడిలా ప్రజలు కూడా అధికారంలో మార్పు కోరుకుంటున్నారన్నారు. బహుశా కాంగ్రెస్ అగ్రతనే రాహుల్‌గాంధీకి పట్టంకట్టాలన్న ఆలోచన దేశప్రజల్లో కలిగిందని ఆయన స్పష్టంచేశారు.

దివ్యాంగుల పెన్షన్ పెంపు కరపత్రాలు విడదల

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఆల్ ఆఫ్ యూ దివ్యాం గుల సేవాసొసైటీ రాష్ట్ర కన్వీనర్ అష్ఫల్, వై.చలప తిల ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట దివ్యాంగుల పెన్షన్ పెంపు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సంధర్భంగ వారు మాట్లాడుతూ మే 19వ తేది నుండి 30వ తేది వరకు అన్ని ఉమ్మడి జిల్లాల కలెక్టర్ ఆఫీసు దగ్గర జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. అందులో భాగంగా రేపు కడప కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు జిల్లాలోని దివ్యాంగులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. దివ్యాంగుల పెన్షన్ కూడ పూర్తి వైకల్యం ఉన్నవారికి(80శాతం)పైబడిన దివ్యాంగులకు రూ.10వేలు, మిగిలిన వారికి రూ.6వేలు పెన్షన్ పెంచి ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను అమలుచేయాలని, ఎస్సీ, ఎస్టీ వలె దివ్యాంగులకు కూడ 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలని, సదరం సర్టిఫికెట్ కలిగిన దివ్యాంగుల అందరికి ప్రత్యేకంగా 35కేజీలు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని, దివ్యాంగులందరికి వయస్సుతో సంబంధం లేకుండా త్రీ వీలర్ ఎలక్ట్రికల్ బైకులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మృతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీ ఎస్ రెడ్డి (87) 17.05. 2023 వ తేదీన మృతి చెందారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారనీ, దేశంలో అత్యున్నత విద్యా సంస్థ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యులుగా రెండు దశాబ్దాలు పనిచేశారని, సివిల్ ఇంజనీరింగ్‌లో మంచి నిష్ణాతులైన డాక్టర్ సీ ఎస్ రెడ్డి, కేఎస్ఆర్ఎం కళాశాలకు 1981 నుండీ రెండు దశాబ్దాలుగా ప్రధాన ఆచార్యులుగా సేవలందించి కళాశాల అభ్యున్నతికి నిర్విరామంగా కృషి చేశారని కొనియాడారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లడుతూ ఈ కళాశాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతికి సంతాప సూచికంగా కళాశాల విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

మిత్ర బంధం అభ్యుదయ ఆనందం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌర గ్రంధాలయశాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో భాగంగా గురువారం 38మంది విద్యార్థులు పాల్గొన్నారు. విశ్రాంత తెలుగు పండితుడు వి.ఎం భాస్కర్ రాజు, మాజీ వైమానిక దళ ఇంజనీర్ వెంకటకొండయ్యలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహాభారతంలో ద్రౌపదుడు, ద్రోణుడు బాల్యమిత్రులు కానీ ద్రౌపదుడు ద్రోణుని అవమానించాడని, ద్రోణుడు అవమానానికి ప్రతీకారం చేయాలని భావించాడు. దైవానుగ్రహం వల్ల కురుపాండవులకు గురువై అర్జునుని జగదేకవీరునిగా తీరిద్దిదాడు అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్లు శ్రావణి, వెంకటసుబ్బమ్మ, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, జీరాఫి చెస్ కోచ్ తేజస్ విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా లేకుండా చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా లేకుండా చేస్తామని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్ర మైన ఒంటిమిట్టలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజల సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నారని అంతేకాకుండా ఏ రాష్ట్రంలో లేని ఏపీలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఈయన ప్రవేశపెట్టిన ఎవరు ఎన్ని చెప్పినా తన పట్టుదల వీడకుండా ప్రజలకు సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు అందజేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మేము కూడా మా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరు కలిసి ప్రతి గ్రామంలోను ఏ సమస్యలు ఉన్నాయో వాటిని తెలుసుకొని పరిష్కరించేందుకు ముందుకుపోతున్నామన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గడ్డం జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట మండల వైసీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులురెడ్డి, నడింపల్లె సర్పంచ్ సొంట సుబ్బారెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, గంగపేరూరు ఎంపీటీసీ ప్రతినిధి చాపల సుబ్బారెడ్డి, నర్వకాటపల్లె సర్పంచ్ ప్రతినిధి వెంకటరెడ్డి, రాచపల్లె సర్పంచ్ ప్రతినిధి బాష, సాలాబాద్ సీనియర్ నాయకులు నీలకంఠారెడ్డి, శివరామిరెడ్డి, కోనరాజపల్లె సర్పంచ్ శేఖర్‌రెడ్డి, మంటపంపల్లె ఎంపీటీసీ బాష, దున్నూతల రఘురామిరెడ్డి, కొత్తమాధవరం రామసుబ్బారెడ్డి, గాదె నాగార్జున, రోశయ్య, సీతాపురం బాష పాల్గొన్నారు.

టీడీపీకి ప్రజల్లో పెరుగుతోన్న ఆదరణ



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ప్రతి ఇంటికి ప్రతి గడపను వివిఎస్ అమీర్‌బాబు వెళుతూ ప్రజలందరి సమస్యలు వింటూ వారి సమస్యల్లో మమేకమై ప్రజలందరూ తమకు ఉన్న సమస్యలన్నీ ఇందులో భాగంగా విన్నవించారు. ముఖ్యంగా నీచమైన రోడ్లు నీచమైన డ్రైనేజీలు చిన్న వాన పడితే సముద్రాన్ని తలపించే రోడ్లు చెత్త మీద పన్ను ఖాళీ స్థలాల మీద పన్ను పెట్రోల్ డీజిల్ చూస్తే పక్కా రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో 10 నుంచి 12 రూపాయలు తేడా ఉంది అలాగే నిత్యవసర ధరలు చూస్తే ఆకాశాన్ని అంటిపోయాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. అలాగే మద్యపానం నిషేధం అన్నాడు మద్యపానంతోనే జనాలను నాశనం చేస్తున్నాడు, అమ్మ ఒడి అనే పథకం ద్వారా ప్రజలకు డబ్బులు ఇచ్చి నాన్న బుడ్డి రూపంలో కొన్ని లక్షల కోట్లు దండుకుంటున్నాడు, ఇసుక మాఫియా మట్టి మాఫియా మైనింగ్ మాఫియా అని ఇష్టం వచ్చినట్టు అమ్ముకుంటూ కొన్ని లక్షల కోట్లు దండుకుంటున్నాడు, జనాలు పనులు లేక రోడ్డుపాలైనారు విద్యుత్ చార్జీలు గత నాలుగు సంవత్సరాలలో 7 నుంచి 8 సార్లు పెంచడం జరిగినది. అలాగే గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ పెట్టి కొన్ని లక్షల మందికి అన్నం పెడుతున్న అన్న క్యాంటీన్లు మూయడం జరిగినది, ప్రజలు ఎంతెంతో ఇబ్బందులు పడుతున్నారు, బడుగు బలహీన వర్గాల మీద ప్రేమ అని చెప్పి వారి ఓట్లు దండుకుని ఇప్పు డు సీఎంగా ఉండి చివరకు వారి మీద అనేక దౌర్జన్యాలు అక్రమాలు అన్యాయాలు చేయడం జరుగుతుంది, గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వంలో ఏమి చెప్పడానికి వీలు లేదు అనే విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ సైకో ముఖ్యమంత్రి మాట తప్పను మడమ తిప్పను అన్న ఈ సైకో ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని నాశనం చేశాడని ఈ సైకో జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు దిగిపోతాడా మళ్లీ నారా చంద్రబాబునాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివ కొండారెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, తెలుగుదేశం పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, 47 డివిజన్ ఇంచార్జ్ కొండ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, కడప జిల్లా బీసీ సెల్ నాదెళ్ల దస్తగిరి మృత్యుంజయ కుంట రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి: ట్రైనీ కలెక్టర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా జగనన్నా సంపూర్ణ గృహా లు వేగవంతం చేయాలని, గృహాలలో మొత్తం 946లో 336 మాత్రమే పూర్తి అయ్యాయని మరికొన్ని బేస్‌మట్టం లెవెల్లో ఉన్నాయని మిగతావాటిని వేగవంతం చేసే విధంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ట్రైనింగ్ కలెక్టర్ రాహుల్ మీనా మండిపడ్డారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, హౌసింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ రాహుల్‌మీనా, ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, తహసీల్దార్ ఈశ్వరయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా సంపూర్ణ గృహాలు లబ్దిదారులకు అందచేయడంతో లే అవుట్లు గృహాలు నిర్మాణానికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్లు, ఆర్వోలు, వెలుగు సిబ్బంది, హౌసింగ్ అధికారులు నిర్లక్ష్య ధోరణి మానుకొని గృహాలు వేగవంతంగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారన్నారు. అధికంగా సోమిరెడ్డిపల్లె పంచాయతీ పలుగురోళ్లపల్లె, ముడమాల పంచాయతీ మరికొన్ని పంచాయతీలలో లేఅవుట్లు నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని, ఇప్పటికైన అధికారులు నిర్లక్ష్యధోరణి మానుకొని గృహాలు వేగవంతం చేయాలని వారికి ఆదేశాలు ఇచ్చారు. లే అవుట్లలో నీటిని, విద్యుత్, రోడ్లు సమస్యలు లేకుండా చూడాలని ఆ శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, వెలుగు ఏపీఎం ప్రకాష్‌రావు, సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఆర్వోలు, సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు, హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి సిద్దమ్మకు అస్వస్థత..చైను అపహరణ
గంటల వ్యవధిలో బాధితులకు చైను అప్పగించిన ఎస్ఐ

విశాలాంధ్ర-పీలేరు : పీలేరులో వృద్ధురాలు అస్వస్థత కు గురిఅయింది. చౌడేపల్లి జంగమయ్యగారి పల్లె కు చెందిన వృద్ధు రాలు సిద్దమ్మకు అస్వస్థత కు గురి అయింది.పీలేరు బస్టాండులో వృద్ధురాలి నుండి రూ. 1.5 లక్షల విలువైన బంగారు చైను చోరీ.కూడ అయింది. వృద్ధురాలు అస్వస్థతకు గురికావడంతో సాయం చేసినట్లు నటించిన ఓ ముస్లిం మహిళల వృద్ధురాలి పర్సు తీసుకొని పర్సులోని బంగారు చైను తస్కరించి వుడాయించినట్టు వృద్ధురాలు తెలిపింది.పిలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో వృద్ధురాలు చికిత్స పొందుతుంది. సమాచారం తెలుసుకున్న పీలేరు ఎస్ ఐ నరసింహుడు గంటల వ్యవధిలోనే పిలేరు బస్టాండులో గురువారం చోరీకి గురైన బంగారు చైను వృద్ధురాలి బంధువులకు పీలేరు ఎస్ఐ నరసింహుడు అప్పగించారు. చోరీ చేసిన ముస్లిం మహిళలే స్టేషన్ కు వచ్చి అప్పగించిన వైనం కలదు.సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేసిన పోలీసులు మణి, సమాచారం వైరల్ కావడంతో స్వచ్ఛందంగా అప్పగించేందుకు ముందుకు వచ్చిన ముస్లిం మహిళ, బాధిత వృద్ధురాలు సిద్దమ్మ బంధువులుపోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం నడింపల్లి ప్రాథమిక పాఠశాలలో నేడు గురువారం గాలివీటి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వచ్చిన పేషెంట్లకు ఉచితంగా రక్తపూతలు, మందు బిళ్లలు, వ్యాధిని బట్టి, వైద్యుల పర్యవేక్షణలో మందు బిల్లలు పంపిణీ చేశారు. ఒంటిమిట్ట మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని సిబ్బంది తెలియజేశారు. వచ్చిన పేషెంట్లు ఉచితంగా మెడికల్ పెట్టడంపై ధన్యవాదాలు తెలియజేశారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు మౌలాలి మాట్లాడుతూ మా గ్రామంలో, మా ఇంటి దగ్గర వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేద బలహీన వర్గాలకు ఎంతో ఊరటగా ఉచితంగా దాదాపు 2000 రూపాయలు ఖరీదు చేసే రక్త నమూనాలు సేకరించి మందు బిళ్ళలు ఇవ్వడం చాలా గొప్ప విషయమని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న గాలివీటి వివేకానంద రెడ్డికి మా గ్రామ ప్రజల తరఫున సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సచివాలయాలను తనిఖీ చేసిన నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల గ్రామంలోని రెండవ గ్రామ సచివాలయం నాలుగో గ్రామ సచివాలయాలను పి నాగార్జున రెడ్డి అడ్వైజర్ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్లలోని తనిఖీ చేసిన రెండు సచివాలయంలోనూ సచివాలయ సిబ్బంది అందరూ కూడా ఉన్నారని రికార్డ్స్ కూడా తనిఖీ చేయడం జరిగిందని అన్నీ కూడా సక్రమంగా ఉన్నాయని అందరు బాగా పని చేస్తున్నారని మెచ్చుకోవడం జరిగింది. ఇంకా బాగా పనిచేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. ఆ తరువాత పోరుమామిళ్లలోని గ్రంథాల యాన్ని తనిఖీ చేయడం జరిగింది. వేసవి గ్రంథాలయ శిబిరాన్ని చూడడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వేసవికాలంలో గ్రంథాలయానికి వచ్చి ఇక్కడ ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.

రాముని కన్నా రామ నామం గొప్పది

విశాలాంధ్ర-పోరుమామిళ్ల: మనసా వాచా కర్మన రామనామ స్మరణ చేస్తూ రామ నామం జపిస్తూ రామనామం రాయడం ద్వారా ప్రతి ఒక్కరిలో దైవచింతన .మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెంపొందుతాయని ఏకల్ అభియాన్ దక్షిణాంధ్ర భాగ్ ప్రాథమిక శిక్ష ప్రభారీ తుపాకుల శ్రీనివాసులు తెలిపారు. గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు రామకోటి రాసిన పుస్తకాలను పోరుమామిళ్ల రామకోటి కమిటీ సభ్యులు ప్రగతి శ్రీనివాస్ కు తిరిగి అందజేశారు. 108 పుస్తకాలను తీసుకొని చిన్నారుల చేత రాయిస్తున్నట్లు ఆయన తెలిపారు చిన్న వయసులోనే చిన్నారుల్లో దేశభక్తితో పాటు దైవ భక్తిని పెంపొందించాలన్నారు. రామకోటి రాయడం ద్వారా మానసిక ఆనందం ఆధ్యాత్మిక చింతన మరింతగా పెరుగుతాయని ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికత అత్యవసరమని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



హోమ్‌గార్డుల ఐకమత్యం భేష్

విశాలాంధ్ర-కడప క్రైం : కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన మహిళా హెూమ్ గార్డు టీ. మధురకుమారికి తోటి హెూమ్ గార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హెూమ్ గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 4,16,060 సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం రూ. 4,16,060 చెక్కును జిల్లా ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా అందచేశారు. సాటి హెూమ్ గార్డు కు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి న హెూమ్ గార్డులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, హెూమ్ గార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

కెసీ కెనాల్ భూముల ఆక్రమణకు కుట్ర

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం పాలంపల్లె గ్రామ పొలం, పాలం పల్లె - బచ్చుం పల్లె ఇసుక గడ్డ (కేసీ కెనాల్) పంట కాలువకు ఉత్తర దిక్కున రామనపల్లె రోడ్డు నుండి ఐదు కోట్ల విలువ చేసే రెండు ఎకరాల కెసి కెనాల్ స్థలాన్ని వ్యవసాయ పనుల పేరుతో అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించి తన భూమి వరకు రోడ్డు వేసుకునేందుకు కేసీ కెనాల్ అధికారులు అనుమతి ఇచ్చి కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కొట్టేసెందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారని అదే భూమిలో గత అనేక దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా రైతులతో కలిసి గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వెళ్లి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార పార్టీ నేతల పేర్లు చెప్పుకుంటూ ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి అమాయకులకు కట్టబెట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటు న్నారన్నారు. అంతటితో ఆగకుండా ఒక ఎకరా ప్రైవేటు పట్టా భూమి కొనుగోలు చేసి పక్కనే ఉన్న విలువైన ప్రభుత్వ వంకా వాగు చెరువు రస్తా దేవాదాయ వక్ఫ్ అసైన్డ్ ఈనామ్ భూములను కలుపుకొని అమ్ముకొని సొమ్ము చేసుకోనేందుకు అధికారులు అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయ న్నారు. నిజంగా రైతులు పంట పొలాలకు గతంలో వేసిన రోడ్డు దెబ్బతిన్నాయని అధికారులు ప్రజా ప్రతినిధులను కలిసి అనేక పర్యాయాలు విన్నవించిన పట్టించుకోని ప్రభుత్వం వ్యవసాయం రైతుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం ఆగ మేఘాల మీద అనుమతులు ఇచ్చి ఇదివరకే సాగు చేసుకుంటున్న పేద రైతుల నోట్లో మట్టి కొట్టడానికి ఎంతవరకు సమంజసం అని వారు విమర్శించారు. నగరంలో కేసీ కెనాల్ ఇరువైపులా ఉన్న పరం పోగు స్థలాలను కేసీ కెనాల్ అధికారులు హెూల్సేల్గా అమ్మకానికి పెట్టారని వారి ఆరోపించారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఐకానిక్ వంతెన దేశానికే తలమానికం

విశాలాంధ్ర-పెద్దముడియం: తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి రాయలసీమలో నంద్యాల మధ్య కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించనున్న ఐకానిక్ వంతె దేశానికే తలమానికమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణంరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాల పథకం కింద కేంద్ర ప్రభుత్వం అటు కల్వకుర్తి ఇటు నంద్యాల మధ్య సుమారు 170కిలోమీటర్ల మేర 167వ జాతీయ రహదారి నిర్మిస్తోందన్నారు. సుమారు రూ.1100ల కోట్ల వ్యయంతో అటు సుంకేసుల ఇటు సిద్దేశ్వరం మధ్య కృష్ణానదిపై దాదాపు 600మీటర్ల పొడవుతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ తీగల వంతెన నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ రహదారి వల్ల సీమ ప్రజలకు సుమారు 50కిలోమీటర్ల దూరం తగ్గే అవ కావం ఉందన్నారు. బహుశా లండన్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం పర్యవేక్షణలో తొలిసారి ఐకానిక్ వంతెన అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ వంతెన దేశానికే ఆదర్శమని ఆయన వెల్లడించారు.

సీమలో జాతీయస్థాయి ప్రాజెక్టును నిర్మించాలి

విశాలాంధ్ర-పెద్దముడియం: రాయలసీమ ప్రాంతంలో కనీసం ఒక్క జాతీయస్థాయి సాగునీటి ప్రాజెక్టును నిర్మించాలని జమ్మలమడుగు ఏరియా సహాయ కార్యదర్శి ప్రసాద్, పులి వెందుల ఏరియా ఏరియా కార్యదర్శి వెంకటరాములు పేర్కొ న్నారు. వారు మాట్లాడుతూ తరతరాలు గా పాలకుల అసమర్థ విధానా వల్ల సీమ ప్రజలు వెనుకబాటు తనాన్ని ఎదుర్కొం టున్నారన్నారు. నదీజలాలు సీమపైనే ప్రవహిస్తున్నా వాటికి శాశ్వత హక్కులేదన్నారు. రాయలసీమ పరిధిలో సుమారు 8 లక్షలకు పైగా వివిధ రకాల పంటలను రైతులు సాగుచేస్తున్నా రన్నారు. నికర జలాలు లేని కారణంగా వర్షాలపై ఆధానపడి పంటలు సాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సీమలో జాతీయస్థాయి సాగునీటి ప్రాజెక్టును నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

పరిపాలనా వికేంద్రీకరణకు తూట్లు

విశాలాంధ్ర-పెద్దముడియం: ఏపీ రాజధాని హైకోర్టు రెండు ఒకేచోట అమరావతిలోపే ఏర్పాటు చేసి పరిపాలనా వికేంద్రీకరణకు తూట్లు పొడిచారని సామాజిక విశ్లేషకులు ఓబులరెడ్డి విమర్శించారు. ఆయన మాట్లాడుతూ 1953లో ఆంధ్ర ర్ష్టా ఏర్పాటు సందర్భంగా అప్పటి తొలి ముఖ్యమంతి టంగుటూరి ప్రకాశం పంతులు శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవిం చారన్నారు. గత తొమ్మిదేళ్లుగా ముఖ్యమంత్రులుగా ప్రతిపక్ష నేత, అధికారపక్షనేత ఇరువురు సీమకు చెందిన వారైనప్పటికీ సీమకు న్యాయం జరుగలేదన్నారు. సీమకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పుతీసు కొచ్చిమరోసారి దేశ ప్రజలు సీమను ఆకర్షించేలా చూడాలని ఆయన కోరారు.

సమాజంలో బాధ్యతగా మెలగాలి

విశాలాంధ్ర-పెద్దముడియం: సమాజ సేవలో ఆర్ఎంపి వైద్యులు బాధ్యతగా మెలగాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాపన్నరాయల్ అన్నారు. ఆర్ఎంపి వైద్యుల సేవలకు గుర్తింపు ఢిల్లీ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు రాష్ట్ర స్థాయి ఆర్ఎంపి వైద్యులను ఆహ్వానించి అక్కడ వారికి అవార్డులు అందజేశారు. ఈ క్రమంలో పాపన్నరాయల్‌కు కూడా ఉత్తమ అవార్డు లభిం చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవార్డు లభించిడంతో సేవలపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రజారారోగ్యంపై ఆర్ఎంపి వైద్యులకు ఎంతో అనుభవం ఉందన్నారు. ఇటువంటి వైద్యులు గుర్తించి అవార్డులు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్ఎమ్‌పి వైద్యులు =పాల్గొన్నారు.

డివైడర్ల మధ్య మొక్కల పెంపకం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని కడప- తాడి పత్రి జాతీయ రహదారి వెంబడి పట్టణంలో డివైడర్‌ల మధ్య మొక్కలు నాటి పెంచేందుకు పురపాలిక అధికారులు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా రూ.5లక్షలతో మొక్కల పెంపకానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది. కౌన్సిల్ ఆమోదం పొందగానే పనులు చేపట్టను న్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఏర్పాటైన డివైడర్ల మధ్యలో మొక్కలను నాటి పచ్చదనం పెంచనున్నారు. ఆ మేరకు వాటి సంరక్షణ బాధ్యతను పురపాలిక నిర్వర్తించ నుంది. కాలుష్యం నియంత్రణకు ఈ మొక్కలు దోహదకారి అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

ముగిసిన ఏపీఆర్జేసీ శిక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక అహెూబిలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత ఉపాధ్యాయ బృందం సహకారంతో స్నేహితఅమృతహస్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీఆర్జేసీ శిక్షణ గురువారం ముగిసింది. ఈ నెల 20వ తేదీన ఏపీఆర్జేసీ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు. ఈ క్రమంలో స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీఆర్జేసీ ప్రవేశపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులకు 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఏటా పదో తరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్ అందిస్తున్న ఉపాధ్యాయ బృందం, సేవా సమితి సేవలు అభినందనీయమని కిశోర్ వెల్లడించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు రాజు, సభ్యులు హరీష్, చాంద్‌బాషా, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

శత్రుదుర్భేద్యం పెద్దముడియం బురుజు

విశాలాంధ్ర-పెద్దముడియం: వైఎస్సార్ జిల్లా పెద్దముడియంలో ప్రాచీనకాలంలో నిర్మించిన బురుజు శత్రుదుర్భేద్యమై బురుజుగా పిలు స్తారు. బురుజు ప్రాకారం చూస్తే 1836లో నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. వైఎస్సార్ జిల్లాలో చరిత్రకు ఆలవాలమైన కోటలతో పాటు బురుజులు దర్శనిస్తాయి. వాటిలో పెద్దముడియం బురుజు ఒకటి. బురుజు కట్టడం అద్భుతంగా ఉంది. గ్రామంపై దండెత్తే దొంగల ముఠాను నిలువరించిన బురుజుగా ఈ ప్రాంత వాసులు చెబుతున్నారు. బురుజుకు నిర్మించిన రాళ్లు ఇప్పటికీ ఇక్కడ దర్శనమిస్తున్నాయి. కొన్ని రాళ్లు తొలగించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. శత్రువుకానీ దొంగల ముఠీకానీ వస్తే బురుజు నుంచి పసిగట్టగల ప్రత్యేక బురుజుకు ఉంది. వైరివర్గాల ను గుర్తించే విధంగా బురుజుకు రంధ్రాలు ఉన్నాయి. ఇంతటి ప్రత్యేక కలిగిన పురాతనకాలంనాటి బురుజు సినిమా షూటింగులు కూడా చేసినట్లు తెలుస్తోంది. బురుజును సందర్శించేందుకు అప్పుడప్పుడు పర్యాటకులు వస్తుంటారని గ్రామస్తు లు వెల్లడించారు. ఎంతో ప్రాచుర్యం పొందిన బురుజును పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఐసీఎల్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు ఐసీఎల్ సిమెంటు పరిశ్రమలో మెకానికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న నీలం వెంకట రమణ (56) అనే వ్యక్తి గురువారం మృతి చెంది నట్లు ఎర్రగుంట్ల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపా రు. విధి నిర్వహణలో ఉన్న వెంకటరమణ ప్రమాదవశాత్తు కింద పడి చనిపోయి నట్లు మృతుడి భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

వల్లూరు పోలీసుల చలివేంద్ర ప్రారంభం

విశాలాంధ్ర వల్లూరు : మండుతున్న ఎండల్లో రాకపోకలు సాగించే ప్రయాణి కుల వాహన చోదకు లు దాహార్తి తీర్చేందుకు కడప తాడి పత్రి జాతీయ రహదారి గణేష్ పురం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. గురువారం కడప జిల్లా ఎస్పీ కేకే.ఎన్ .అంబరాజన్ ఆదేశాల మేరకు చలివేంద్రా న్ని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లా డుతూ వేసవి ముగిసే వరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తొలి రోజు చలివేంద్రం నందు రస్నా, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లో శ్రీనివాసులు రెడ్డి నిత్యపూజయ్య స్థానికులు నారాయణరెడ్డి ,రమణారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథకు అంత్యక్రియలు

విశాలాంధ్ర-కాశినాయన : ఎవరూ లేని ఆమెకు ఆ యువకులు ఆత్మ బంధువులు అయ్యారు. కాటి వరకు సాగనంపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ యువ కుల సేవాభావాన్నికి స్థానికు లు అభినందనలు తెలిపారు. వివరాలిలా వున్నాయి. నర్సాపురం గ్రామాన్నికి చెందిన పాలకొలను నారాయణమ్మ (45) కు అమ్మ నాన్న లేరు. చాలా ఏళ్ళ క్రితం భర్త వదిలేశాడు. కూలినాలీ పని చేసుకుంటూ జీవించే నారాయణమ్మ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. దూరపు బంధువులు ఉన్న అంత్యక్రియలు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో స్థానికులు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. ఆయన తమ సంస్థ సభ్యులతో కలిసి గురువారం ఉదయం నారాయణమ్మ కు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామ తులసి, దాదన ప్రభాకర్ రెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, బొజ్జ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీతి కథలు హర్షనీయం

విశాలాంధ్ర - కమలాపురం : గ్రంథా లయం శాఖలో శనివా రం వేసవి శిక్షణ శిబి రాలు భాగంగా గ్రంథా లయ శాఖ అధికారి ఎస్ నాగాంజలి దేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైన్స్ ఉపాధ్యాయుడు ఎన్.డేవిడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు విద్యకు సంబంధిత ఒత్తిడిని కలిగించకుండా విద్యార్థులకు ఆనందకరమైన నీతి కథలు హర్షనీయం. సంబంధిత పుస్తకాలను అందించి వారికి తోడ్పడేలా చూడాలన్నారు. అప్పుడే విద్యార్థులకు ఒత్తిడి తగ్గి చదువుపై ఆసక్తి కలుగుతుందని సమ్మర్ క్యాంపు లో భాగంగా 30 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం గురించి నీతి కథలను సామెతలను తెలియజేశారు.

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగు చున్న వేసవి శిక్షణా శిబి రం 11వ రోజున మన అర్యోగ్యం మన చేతుల్లోనే అంశంలో భాగంలో విద్యార్థులు చేతులను పరిశుభ్రం చేసుకుని ఆహారం తీసుకుంటే ,చేతుల్లో ఉన్న క్రిములు నాశనమై ఆరోగ్యంగా ఉంటారని డేటాల్ బనేగా స్వస్థ ఇండియా జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ విష్ణు వర్ధన్ తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, కొండాయపల్లి నందు ఉచిత వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు సార్డ్స్, గ్రామాలయ స్వచ్ఛంద సేవా సంస్థ, డెట్టాల్ బనేగ స్వస్త్ ఇండియా ఆధ్వర్యంలో శుభ్రత మరియు పరిశుభ్రత మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ మాట్లాడు తూ పాఠశాలలో చదువుకునే పిల్లలు చేతులు శుభ్రం చేసుకోకుండా ఆహారం తినడంతో చేతుల్లో ఉన్న బ్యాక్టీరియా నోటిలోకి వెళ్లి వివిధ రకాల వ్యాధులు వస్తాయన్నారు. పిల్లలు చాలా జాగ్రత్తలు పాటిం చాలని, ఉపాధ్యాయులు, పెద్దలు చెప్పిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్స్ సుబ్రమణ్యం, నవాబ్ జాన్, జేమ్స్ , సిబ్బంది శ్రీనివాసులు,రామ్ ప్రతాప్, నాగలక్ష్మి, సుబ్బమ్మ, హరికృష్ణ, రమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ శివునిపల్లెకు చెందిన సోమ లక్ష్మమ్మ (72) వడదెబ్బకు గురై మృతి చెందింది. ప్రస్తుత వేసవిలో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో లక్ష్మమ్మ అనారోగ్యానికి గురైంది. గురువారం ఇంటివద్ద అక స్మాత్తుగా ఉన్నట్టుండి లక్ష్మమ్మ కుప్పకూలిపోయింది. లక్షుమ్మ అనారోగ్యానికి గురవ్వడంతో గ్రామస్తులు 108కి సమాచారం అందించారు. మాధవరం పీహెచ్సీ వైద్యాధికారి శివ కుమార్, వైద్య సిబ్బంది హుటా హుటిన వచ్చి పరీక్షించగా.. అప్పటికే లక్ష్మమ్మ మృతి చెందినట్లు నిర్ధారించారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల : స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ప్రమాదాల నివారణపై డిఎస్పీ వినోద్‌కుమార్ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్లు, ఆటోలు, జీపులు తదితర వాహనాలను నడిపే డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడప టం, అలాగే అధికలోడుతో ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్ వంటికి చట్టరీత్యా నేరమని సీఐ వెంకటేశులు, ట్రాఫిక్ ఎస్ఐ హాజీవల్లిలు డ్రైవర్లకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివాణకు కృషి చేయాలన్నారు.

10కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తొండూరు: మండలం లోని క్రిష్ణంగారిపల్లె గ్రామంలో గురువారం టీడీపీలో చేరారు. వీరందరూ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారందరినీ బెటక్ రవి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ జాతీయ అద్యక్షుడు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ల సిద్ధాంతాలు నచ్చడంతోనే తాము టీడీపీ చేరామని వారు వెల్లడించారు. టీడీపీలో చేరిన వారలో వేణుమాధవరెడ్డితో పాటు మరో 9కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధి లోని గ్రామాల వారీగా పారిశుద్ధ్య పనులు చేపడితే ప్రజలు ఆరోగ్యంగా ఉంటా రని మండల అధ్యక్షులు చిలెకంపల్లె వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సోమిరెడ్డిపల్లె సచివాలయం పరిధిలోని పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ చేసే పనిముట్లను సర్పంచ్ రామయ్య, ఎంపీటీసీ మనోహర ఆచారి, పంచాయతీ కార్యదర్శితో కలిసి సామాగ్రిని అందచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్త్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వచ్ఛభారత్ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆ గ్రామాల అభివృద్ధి ప్రజలు కూడ ఆరోగ్యంగా ఉండాటంటే అది పంచాయతీ కార్మికుల ద్వారానే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు నాగిరెడ్డి, వీరారెడ్డి, కన్వీనర్ జోగయ్య, వైకాపా కార్యకర్త నాగార్జున నాయుడు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విష్ణుప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో పలువురు చేరిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి చేతుల మీదగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ వైస్ చైర్మన్‌గా షేక్ అమిర్ భాష నియామకం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆర్టిఐ వైస్ చైర్మన్‌గా నన్ను నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్ర రాజుకి యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జి కృష్ణ హాల్వార్‌కి యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీ.వీ శ్రీనువా సులుకి, ఆర్టిఐ జాతీయ చైర్మన్, అనిల్ కుమార్ మీనాలకు హృద యపూర్వకంగా ధన్యవాదాలు తెలియజే స్తున్నామన్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు పదవి వచ్చేలా సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జులు రక్ష రామయ్య మమత రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట అధ్యక్షులు లక్క రామా రావులకు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై, విష్ణు ప్రీతం రెడ్డికి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ చైర్మన్ కోటపాటి లక్షుమయ్యకి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెన్నపూస మధురెడ్డి, నాకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తానని నా ఏకైక లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు, మామిళ్ళ బాబు, యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు దాసరి శివశంకర్, యువజన కాంగ్రెస్ ఆర్టిఐ సెల్ నాయకులు, మస్తాన్, అవినాష్, అనిల్, వంశి, రాజేష్, పండు తదితరులు పాల్గొన్నారు.

ఐకాన్ వంతెనతో పాటు బ్యారేజీని నిర్మించాలి

సంతకాల సేకరణలో తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కల్వ కుర్తి- నంద్యాల మార్గంలో అటు సుంకేసుల ఇటు సిద్ధశ్వరం మధ్య కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఐకాన్ వంతెన తో పాటు బ్యారేజీ కూడా నిర్మించాలని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో రెండు ప్రధాన అంశాలు ఉన్నాయని, కర్నాటకలో నిర్మిస్తున్న ఎగువభద్ర ప్రాజెక్టును నిలుపుదల చేసేందుకు ప్రభుత్వం తరుపున స్పెషల్‌లీవ్ పిటిషన్ వేయాలన్నారు. ఇక రెండో అంశం ఐకానిక్ వంతెన వల్ల ఐదు రకాల ప్రయోజనాలున్నాయన్నారు. తాగు, సాగునీటి సౌకర్యం,రవాణా, జలవిద్యుత్, సమీపంలోని శ్రీశైలం ప్రాజెక్టునకు రక్షణ, సుమారు 40టీఎంసీల నీరు నిల్వ ఉంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఐకానిక్ వంతెన ఏర్పాట చేయడం మంచిదే అయితే అక్కడ బ్యారేజీ ఏర్పాటు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కావున వంతెనతో పాటు బ్యారేజీ నిర్మించాలని అందుకు కాంగ్రెస్‌పార్టీ అండగా నిలుస్తుందన్నారు. రాయలసీమ స్టీరింగ్ కమిటీ ప్రతినిధి ఓబులరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, రాఘవయ్య, బద్రి, నాగార్జున, శివ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కడప క్రైం : మండు వేసవిలో ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం గా జిల్లా ఎస్పీ అన్బు రాజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేం ద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో గురువారం ఆయా పోలీస్ అధికారులు ప్రారంభించా రు. నిరంతరం మజ్జిగ, శుద్ధి చేసిన చల్లటి మంచి నీరు అందించేలా ఏర్పాట్లు చేసి దాహార్తులకు అందచేశారు. పోలీస్ శాఖ ప్రజా సంక్షేమమే ధేయంగా పనిచేస్తుందని, ప్రజలకు వివిధ రూపాల్లో సేవ చేయడమే తమ లక్ష్యమని పోలీస్ అధికారులు తెలిపారు. నిరంతరం శాంతిభద్రతల పర్యవేక్షణలో బిజీగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ అన్బురాజన్‌కి కృతజ్ఞతలు తెలియచేశారు.

ప్రేమ జంటకు వివాహం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారత కమ్యూని స్టు పార్టీ(సీపీఐ) ని ఆశ్రయించిన ప్రేమికులకు పట్టణంలోని స్థానిక పెన్నానగర్ నందలి సీపీఐ కార్యాలయంలో మతాంతర వివాహాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామ య్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బ రాయుడులు జరిపించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరానికి చెందిన చందు శ్రీహరి, షేక్ మెహనూర్‌లు గత ఏడాదిన్నర కాలంగా ఒకరినొకరు ఇష్టపడుతున్నారన్నారు. వీరు ఇరువురూ మేజర్లు కావడంతో కౌన్సిలింగ్ ఇచ్చిన పిదప వారికి వివాహ సంతకం వొచ్చే ఒడిదుడుకులను తట్టుకొని నిలబడాలని తెలిపి అందుకు వారు సమ్మతించిన పిదప దండల వివాహం మీడియా ఎదుట జరిపించారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహిం చడం మూలంగా మౌఢ్యపు జాడ్యాలను తరిమికొట్టిన వారమౌతా మన్నారు. ఆర్భాటపు ఖర్చుల మూలంగా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నారని వారన్నారు. కేవలం రూ.500లతో వివాహతం తు ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు వై.హరి, ప్రమీళ, ప్రతాప్, సుధా కర్, ఏఐవైఎఫ్ సురేష్, కశెట్టి యూనస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్దులకు అన్నదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల కు చెందిన కొరివి రామ మోహన్ రెడ్డి కుమార్తె కొరివి జోశ్విక రెడ్డి 6 వ పుట్టినరోజు బాలమ్మ సత్రం లో ఉన్న వృద్దులకు శ్రీ జ్ఞాన సరస్వతిదేవి చారిటబుల్ ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు యనమల శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అన్నదానం చేశారు.. ఈ సంద ర్భంగా యనమల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు ఫంక్షన్ పేరు తో ఆర్భాటము చేసే కన్నా అనాథ వృద్దులకు ఒక పూట అన్నదా నం చేస్తే పుణ్యం వస్తుందన్నారు.. ఫంక్షన్ మిగిలిన ఆహారం ఉన్న 9010526926 కాల్ చేస్తే ఆ అన్నాన్ని వృధా కాకుండా అనాధలకు ఆకలి తీర్చవచన్నారు..

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



ప్రజల దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వేసవిలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దారు బి రామమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం తాసిల్దారు కార్యాలయానికి వచ్చే వారికే కాకుండా దగ్గర ఉన్న అన్ని కార్యాలయాలకు వచ్చే వారికి రెవెన్యూ శాఖ చలివేంద్రం దాహార్తిని తీర్చుతున్నది. రోజురోజుకు పెరుగుతున్న ఎండల దృష్ట్యా చలివేంద్రం దాహార్తి తీర్చి ఉపశమనం కలిగిస్తున్నది. నెల రోజులుగా కొనసాగిస్తున్నారు. పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ఎదురుగా బాదం చెట్టు కింద కోడూరు పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రం మూడు రోజులు ముచ్చటగా చలివేంద్రం చెల్లా చెదురైయింది. ప్రభుత్వ కార్యాల యాల ప్రాంగణంలో అనేక కార్యాలయాలు వ్యవసాయ శాఖ, ఎంపిడిఓ, ఎంఈఓ, వెలుగు, ఉపాధి హామీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, త్రాగునీటి సరఫరా కార్యాలయం, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం, హౌసింగ్, మూడవ గ్రామసచివాలయం మొత్తం 11 ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా ఒక్క రెవెన్యూ శాఖ మాత్రమే చలివేంద్రాన్ని కొనసాగిస్తున్నారు.

వేడుకగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని మదన గోపాలపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కొండూరు విశ్వనారాజు చొప్ప ఎల్లారెడ్డి పాల్గొని గంగమ్మ తల్లికి పూజలు చేసి కాయ కర్పూరం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులు సిరిసంపదలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ప్రజలందరూ బాగుండాలని గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోకొండూరు సుగుణమ్మ, కొండూరు భరత్ కుమార్ రాజు, విజయ్ కుమార్ రాజు, ఎంపీటీసీ మధుబాబు, ఉప సర్పంచ్ రుద్రరాజు కుర్ర సుబ్బరాయుడు. నారాయణరెడ్డి.సిద్దయ్య గాదే భాస్కర్ బాలు కుర్ర వెంకటేశు బాబు. సుబ్రమణ్యం ఆటో పెంచలయ్య ప్రదీప్ ఆటో రమణ ఆలయ ధర్మకర్త ఆకుల వెంకటసుబ్బయ్య పెద్ద ఎత్తున మహిళలు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

బావపై బామర్ది హత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదనపల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద మదనపల్లి మండలం పప్పిరెడ్డి గారి పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ వయసు 55 సంవత్సరాలు. ఇతనిని.ఇతని బావమరిది బి శంకరప్ప పుంగనూరు తన బావ ఆయన రామకృష్ణను ఆర్టీసీ బస్టాండ్ లో డ్రాప్ చేయమని అడగగా రాత్రి సుమారు 9 గంటల సమయంలో రామకృష్ణ వెనుక వైపు కూర్చున్న అతని భావమరిది బి శంకరప్ప చంపాలనే ఉద్దేశంతో కత్తితో అతని గొంతు కోసి పరారైనాడు.వెంటనే సమీపంలో ఉన్నవారు అతని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయపడ్డ రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అరెస్ట్ చేసినట్లు మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ మురళీకృష్ణ తెలియజేశారు.

మహిళా రెజ్లర్లపై లైంగిక దాడి దేశానికి అగౌరవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజు భూషణ్ ను అరెస్టు చేయాలని,తమకు న్యాయం చేయాలని దేశ రాజధాని లో ఆందోళన చేస్తున్న వారి పై మోడీ ప్రభుత్వం తీరు దేశానికి అగౌరవమని సి. ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు తెలిపారు. ప్రజా సంఘాలు జాతీయ కమిటీల పిలుపుమేరకు ప్రభుత్వ బాలుర కళాశాల వద్ద ఆటస్థలంలో వాలీబాల్ మరియూ కబడ్డీ క్రీడాకారుల తో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీ ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలాగా రెజ్లర్ల మహిళా క్రీడాకారులు బంగారు కాంక్ష పథకాలను ఒలంపిక్ టిక్కో ఒలంపిక్ లో సాధిస్తుంటే వారికి అండగా నిలవాల్సిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ బిజెపి ఎంపీ కంచె చేను మేసినట్లు కాపాడాల్సిన అధ్యక్షుడే వారే లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే వారి సమస్యలను ఎవరు పరిష్కరించాలని ప్రశ్నించారు. క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారి పైన చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్. ఐ నాయకులు నరేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

భూ కబ్జా దారులను వదిలి పేదలపై ప్రతాపమా: బత్యాల

విశాలాంధ్ర -సుండుపల్లె : అధికార పార్టీ అండతో నాయకులకు వత్తాసు పలుకుతూ అన్యాయంగా,అక్రమంగా వ్యవహరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నష్టపోయిన రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి(ఇంచార్జ్) బత్యాల చంగల్ రాయుడు తెలిపారు.మండల పరిధిలోని మల్లక్క గారిపల్లెకు చెందిన రెడ్డిచెర్ల వెంకటరమణ అనుభవంలో వున్న భూమిలోని మామిడి చెట్లను ప్రభుత్వ భూమి పేరుతో రెండురోజుల క్రితం రెవెన్యూ అధికారులు సిబ్బంది నరికేశారు.ఈ విషయాన్ని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బత్యాల చంగల్ రాయుడు గురువారం మండల పార్టీ నాయకులతో కలిసి వచ్చి పరిశీలించారు.రైతు వెంకటరమణ కుటుంబసభ్యులు తహాశీల్దారు న్యాయం చేస్తామంటే నమ్మామని అధికారులు పోలీసులతో వచ్చి దౌర్జన్యంగా మామిడి చెట్లు నరికి వేశారని బత్యాల గారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ సుండుపల్లెలో భూబకాసురులు భూకబ్జాలకు పాల్పడుతూ కోట్లు గడిస్తుంటే అలాంటివి తహాశీల్దారు, వి.ఆర్.ఒ లకు, సర్వేయర్లకు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు కనబడలేదా అని ప్రశ్నించారు., తమ భూముల ప్రక్కన ప్రభుత్వ భూమి వుంటే ఆ రైతులు భూమిని సాగు చేసు కోవడం సర్వ సాధారణమని, అలాంటి వారి పేరుతో సాగు,అనుభవం నమోదు చేయాల్సిన బాధ్యత అధికారుల పై వుందన్నారు.కాని భూకబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ తో కోట్లు గడించే వారి నుంచి కొందరు అధికారులు మామూళ్లు తీసుకుని కడప, తిరుపతి లలో ఇండ్ల నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. యాభై ఏళ్లుగా అనుభవంలో వున్న భూమిలో రైతు వేసిన మామిడి చెట్లను నరికేసిన అధికారులను ఇళ్లకు పంపించే విధంగా కోర్టు పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజేశ్వరికి ప్రముఖుల ఘన నివాళులు

విశాలాంధ్ర -సుండుపల్లె : మాచిరెడ్డిగారిపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన మర్రిపాటి రాజేంద్ర రెడ్డి సతిమణి రాజేశ్వరి కువైట్‌లో గుండె పోటుతో మరణించడంతో అన్నమయ్య జిల్లా కడప జిల్లాల పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డిలు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వీరితో పాటు మోహన్ రెడ్డి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన ఎంపీపీ

విశాలాంధ్ర-కలికిరి: వేంపల్లి నూర్జహాన్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వాల్మీకిపురం మండలంలో గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతల రామ చంద్ర రెడ్డిని జరా వారి పల్లెలో కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో కలిసామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలికిరి మండల అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి కలిసినట్లు ఇదివరకు జరిగినటువంటి కార్యక్రమాలు ఇంకా జరగబోవు కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ మండల అభివృద్ధికి శక్తివంతం లేకుండా సహాయ సహకారాలు అందిస్తామని సానుకూలంగా స్పందిం చారని తెలిపారు. మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అందరిని కలుపుకొని ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా చూడాలని నవరత్నాల భాగంగా అర్హులైన వారికి ఎవరికైనా పథకాల అందకపోతే వారికి పథకాల అదేవిధంగా చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గంగయ్య యాదవ్, ముస్లిం మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, వార్డ్ మెంబర్ సయ్యద్, నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీని తక్షణం అరెస్టు చేయాలి : ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రపంచ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉత్తర ప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించి రెజ్లర్లకు న్యాయం చేయాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు నంద్యాల సరోజమ్మ డిమాండ్ చేసింది. గురువారం పుల్లంపేట మండలంలోని కేతరాజుపల్లి గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళ క్రీడాకారులపై లాఠీ ఛార్జి చేసిన పోలీసులను విధుల నుంచి తొలగించి అరెస్టు చేసి సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాల వలన ప్రయోజనం లేకుండా పోయిందని నిప్పులు చెరిగారు.కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ కు వినయ్ విశ్వం లేఖ రాసిన స్పందించక పోవడం దుర్మార్గం అని విమర్శించారు.ఇటువంటి దుష్టశక్తులు లేకుండా వ్యవస్థ లో ప్రక్షాళన జరుగాలన్నారు. బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను పదవులకు, రాజకీయాలకు అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

గ్రంధాలయాలు విజ్ఞాన సోపానాలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ఉన్నతమైన జీవితానికి గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ సయ్యద్ అమీరుద్దీన్ వెల్లడించారు .సంబేపల్లి శాఖగ్రంధాలయ ఆధ్వ ర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని సయ్యద్ అమీరుద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు తెలియని ఎన్నో విషయాలు గ్రంథాలయాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. జనరల్ నాలెడ్జ్ , స్కిల్స్ డెవలప్ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు . క్రమశిక్షణ తో కూడిన విద్యను నేర్చుకొని తల్లిదండ్రులకి ఉపాధ్యాయులకి సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొనియాడారు. పిల్లలకు మ్యూజిక్ చైర్స్ పోటీలు నిర్వహించామని గ్రంథాలయ నిర్వాహకులు రెడ్డి శేఖర్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు చివరలో ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.

ఏపి ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా యస్వంత్ ఎన్నిక

విశాలాంధ్ర- మదనపల్లి: ఏపి ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ఎస్.యస్వంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ నాయకులుగా జే జనార్దన్ , కే ముని వెంకోబ రావు పి లక్ష్మీకాంత్ ,ఎస్పీడీసీఎల్ గౌస్ భాషా నియమించడం జరిగింది. పుంగనూరు సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ మరణించినటువంటి ప్రభాకర్ కుటుంబంలో కారుణ్య నియామకం కింద హారికని నియమించినందుకు విద్యుత్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ 3045 సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థ లో ప్రియతమ ముఖ్యమంత్రి విద్యార్హతను అనుభవాన్ని పరిగణలో తీసుకుని రెగ్యులరైజ్ చేస్తారని కార్మికులం దరూ ఆశాబావంతో ఉన్నారని, యాజమాన్యం తో సమావేశాన్ని పూర్తిగా కార్మికులకు వివరించడం జరిగింది. యాజమాన్యం కార్మికులందరినీ డిపార్ట్మెం ట్లో విలీనం చేసుకోవాలని యాజమాన్యానికి తెలియజేశామని తొందరలో మంచి నిర్ణయం తీసుకుంటారని, కార్మికులందరూ శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి పదేపదే విషయాన్నీ తీసుకెళ్తూ జిల్లా పెద్దయినటువంటి విద్యుత్ శాఖ మంత్రిపై నమ్మకంతో ఉన్నామని తెలియజేశారు.

ఔట్సోర్సింగ్ సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పురపాలక కార్యాలయంలో ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉన్నటువంటి ఉద్యోగులు పనిచేస్తే సక్రమంగా పనిచేయాలని లేకుంటే రిజైన్ చేసి వెళ్లిపోతే కొత్తవారిని నియమించుకుని వారి దగ్గర పని చేయించుకుంటామని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి ఔట్సోర్సింగ్ కార్మికులను గట్టిగా హెచ్చరించారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఒక్కో కాంట్రాక్టు ఉద్యోగికి మూడు వార్డులు కేటాయించడం జరిగిందన్నారు. వారి కేటాయించిన వార్డుల్లో ప్రతిరోజు ఉదయం 10 గంటల వరకు ఆ వార్డులకు సంబంధించిన కౌన్సిలర్ లతో కలిసి పర్యటించి ఆ వార్డులో ఉన్నటువంటి పారిశుద్ధ్య సమస్యలు ఇతర సమస్యలను ఒక నోట్ బుక్ లో నమోదు చేసుకుని రావాలన్నారు. అలా వస్తే ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన వార్డుల్లో రేపటి నుంచి పర్యటించి తమకు ఎప్పటికప్పుడు ఫోటోలు నివేదికను అందజేయాలని సూచించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డి ఈశ్వర్ రెడ్డి ఏఈ లను పిలిచి పాత బస్టాండ్ లో ఉన్నటువంటి మురుగు కాలువ పొంగుతూ దుర్వాసన వెదజల్లుతూ ఉందని దీంతో పాత బస్టాండ్ లో నిలబడే ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. వీరితోపాటు మేనేజర్ శేషపాణి, కౌన్సిలర్స్ న్యామతుల్లా, డొంక సురేష్ తదితరులు ఉన్నారు.

గిరిజనులకు అసైన్మెంట్ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలి

విశాలాంధ్ర -సుండుపల్లె : మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ బాలాజీ కాలనీలో వుండే గిరిజనులకు అసైన్మెంట్ పట్టాలి ఇచ్చి ఆదుకోవాలని సుండుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఉండే ఆర్ఐ ఫణి కృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలుగా 25 గిరిజన కుటుంబాలు నివాసం ఉండగా ఇప్పటివరకు వారు చనిపోతే కనీసం పూడ్చుకోవడానికి కూడా సెంటు స్థలం లేదని, గిరిజన కాలనీ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా పక్క గ్రామ పంచాయతీలో ఉండేటువంటి వారికి ఏ విధంగా పట్టాలు ఇస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గిరిజన కాలనీ పరిసర ప్రాంతాలలో ఉండే ప్రభుత్వ భూమిని గిరిజనులకు అసైన్మెంట్ పట్టాలి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ ఊరిలో ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా పక్క గ్రామాలలో ఉన్న వారికి అసైన్మెంట్ పట్టాలిస్తే తప్పకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం: ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర- పీలేరు: పీలేరునియోజక వర్గం కె.వి.పల్లి మండలం గర్ని మిట్ట గ్రామ సచివాలయం మోటుపల్లి వాండ్ల పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని. రాళ్ల మాదిగ పల్లి, పోతి రెడ్డి గారి పల్లి,మోటు పల్లి వాండ్ల పల్లి,గోడ వాండ్ల పల్లి,ఎరికల పల్లి, దిన్నే హరిజన వాడ,పెదగంట పల్లి,గాజుల పల్లి మరియు నారే వాండ్ల పల్లి నందు పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి వైకాప నాయకులు ,కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు మరియు అధికారులతో కలసి "గడప గడపకు మన ప్రభుత్వం "కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో చేకూరిన సంక్షేమ లబ్ధిని అంకెలతో సహా ప్రజలకు వివరించారు. అలాగే స్థానిక సమస్య లను ప్రజలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేస్తున్న జగనన్నను మరో సారి ఆశీర్వదించి సీఎంను చేసుకుందామని ప్రజలకుపిలుపునిచ్చారు.

విలేకరిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దినపత్రిక విలేఖరి పాలగిరి గౌరీశంకర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి జ్యోతి చిన్నయ్య, సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం చిట్వేల్ మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో తిప్పన ప్రసాద్ అధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ వారు మాట్లాడుతూ రాత్రనక,పగలనక ఇల్లు వదలి అన్నం నీళ్లు లేకుండా ఎక్కడ అన్యాయం జరిగినా, భూ కబ్జాలు జరిగిన వెంటనే అక్కడికి వెళ్ళి అన్ని కోణాలలో క్షేత్రస్థాయిలో నిజాయితీగా, నిర్భయంగా విచారించి వార్తలు వ్రాసే పాత్రికేయుని పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిం చారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పత్రిక స్వేచ్ఛ ను బతికించి కాపాడాల న్నారు.అధికారపార్టీ నాయకులపై, అధికారులపై వార్తలు వ్రాసినప్పు డల్లా అదికార పార్టీ నాయకులు దాడులు చేసే నీచమైన సంస్కృతికి దిగజారిపోయారని తీవ్రంగా విరుచుకుపడ్డారు. పాత్రికేయు ల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో శ్రీనివాసులు,తిప్పన గణేష్ పాల్గొన్నారు.

మామిడి తోటలో డ్రిప్ సౌకర్యం ఉపయోగకరం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : మామిడి తోట లో డ్రిప్పు సౌకర్యం ఉపయోగకరంగా ఉంటుందని లక్కిరెడ్డిపల్లె ఉద్యాన శాఖ అధికారిని నాగమణి పేర్కొన్నారు. ఉద్యానశాఖ, సూక్ష్మ నీటి సాగు పథకం సంచాలకులు అధ్వర్యంలో లక్కిరెడ్డి పల్లి, రామాపురం మండలాలకు సంబందించిన రైతు భరోసా కేంద్ర సిబ్బందికి అనంతపురం గ్రామం నందు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారిని టీ.నాగమణి మాట్లాడుతూ అవరమైన ప్రతి రైతుకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు అందేలా చూడాలని మరియు రైతులందరూ డ్రిప్, స్ప్రింక్లర్లు కొరకు రైతు భరోసా కేంద్రం లో ధరకాస్తు చేసుకోవాలని సూచిం చారు. అనంతరం ఎంఐడీసీ చంద్ర శేఖర్ సూక్ష్మ నీటి సాగు వినియో గంపై అవగాహన కల్పించడంతో పాటుగా సూక్ష్మనీటి సాగు పరికరా లకై దరఖాస్తు చేసే విధానం, ప్రాథమిక తనిఖీ, పూర్తి స్థాయి తనిఖీలు చేసే విధానం, ఫర్టిగేశన్ విధానం, ఇతర సాగు నీటి యాజమాన్య పద్దతులపై పూర్తి స్థాయి మెళకువలు తెలియజేశారు.ఈ కార్యమానికి లక్కిరెడ్డిపల్లె, రామాపురం రైతుభరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు అంత్యక్రియలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : కన్నీటి పర్యంతము నడుమ ఆర్మీ జవాన్ దేవేంద్ర (25) అంత్యక్రియలు గురువారం స్వగ్రామమైన సోమల వాండ్లపల్లిలో జరిగాయి.మండలంలోని మద్దిరేవుల గ్రామం సోమల వాండ్ల పల్లెకు చెందిన ఆర్మీ జావాన్ సోమల.దేవేంద్ర (25) భౌతిక కాయానికి గురువారం అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రామాపురం ఏపీఓ మద్దిరేవుల సురేంద్ర నాథ్ రెడ్డి లు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పీలేరు వంటిల్లు వద్ద మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న ఆర్మీ జవాన్ దేవేంద్ర భౌతికయం బుధవారం స్వగ్రామమైన సోమలవాండ్లపల్లెకు చేరుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. దేవేంద్ర భౌతికకాయం వద్ద తల్లిదండ్రులు,సోదరులు , బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. దేవేంద్ర మరణ వార్త గ్రామంలో కలచివేసింది. దేవేంద్ర భార్య 8 నెలలు గర్భిణీ కావడంతో కన్నీరు మున్నేరుగా వినిపిస్తుండడం కలచివేసింది. గ్రామంలోని యువతకు సుపరిచితుడైన ఆర్మీ జవాన్ దేవేంద్ర మరణ వార్త తెలుసుకున్న వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అతని భౌతికకాయానికి నివాళులర్పించారు. మద్దిరేవుల గ్రామ ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, వెంకటరామిరెడ్డి, చిన్న వెంకటరమణ, రమణయ్య లు దేవేంద్ర కుమార్ భౌతికయానికి నివాళులర్పించారు.

వైసీపీ నుండి టీడీపీలోకి మొదలైన వలసలు
టీడీపీలో ఎవరు చేరినా స్వాగత్తిస్తాం :నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు మండలం జాండ్ల గ్రామం నుండి ప్రముఖ వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాండ్ల గ్రామం వైసీపీ నాయకులు, బాబ్జిరెడ్డి,అనీల్ కుమార్ రెడ్డి,సిద్దారెడ్డి పలువురు ప్రముఖులతోపాటు రవి నాయక్,దేవేంద్ర పలువురు వైసీపీ నాయకులు కార్య కర్తలను తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కట్టలేని వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు అసహించు కొంటున్నారని అన్నారు.మూడు రాజధానుల పేరుతో కాలం గడుపు తున్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని అన్నారు.తెలుగుదేశంపార్టీ ఎక్కడ కార్యక్రమాలు చేపడితే అక్కడ అడ్డుకోవడం, రాళ్లు రువ్వడం, పోలీసుల చేత కేసులు పెట్టించి వ్యక్తిగత దూషణలకు దిగడం లాంటి కక్ష సాధింపు చర్యలు తప్ప ఇంకేమి లేదన్నారు.రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఎండలా మండిపోతున్నాయని వాటిని అదుపుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.పార్టీలోకి చేరిన కార్యకర్తలకు పార్టీలో తగినగుర్తింపు ఉంటుందని, అన్నివిధాలా అందరికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. అలాగే టీడీపీ లో ఎవరు చేరిన స్వాగత్తిస్తామని కిషోర్ అన్నారు. ఈకార్యక్ర మంలో టీడీపీ ప్రముఖ నాయకులు కోటపల్లి బాబురెడ్డి, వి. శ్రీకాంత్ రెడ్డి,మల్లెల్ల రెడ్డి బాషా పురం రామమూర్తి, అజంత అమరనాథ రెడ్డి, డి .సురేష్ కుమార్ రెడ్డి, స్పోర్ట్స్ మల్లి పసుపులేటి లక్ష్మీకర,వై రెడ్డెప్ప రెడ్డి, పురం రెడ్డెమ్మ,%ఎ%. శ్రీనాథ రెడ్డి,షౌఖత్, పి.సురేంద్ర, వసంతల రాజా, స్పోర్ట్స్ మల్లి,పురుషోత్తం రెడ్డి,వరంపాటి రెడ్డెప్ప రెడ్డి రియాజ్,మోదీన్ బాషా (బుజ్జు),సామియానా జయచంద్రా రెడ్డి,ఛాన్ బాషా,కేజీన్ రెడ్డిబాష, అప్పస్వామి, సురేష్ నాయక్, సురేంద్ర,హనీఫ్, షరీఫ్, అబ్దుల్లా,ఏ .సురేష్, సందీప్,కాంతమ్మ,బొజ్జి రెడ్డి,గాండ్ల విజయ్ కుమార్, కప్పరం చంద్రయ్య,, రమాదేవి, స్వర్ణ, హేమావతి, ఖాదర్ హుస్సేన్, అంజి, వెంకటరమణ నాయక్, శేఖర, సుబ్బరాజు, రమణ,వెంకటరమణ,మల్లి, టీడీపీనాయకులు,కార్యకర్తలు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: సంబేపల్లె మండల పరిధిలోని రౌతు కుంట గ్రామం దీన్నే మీద పల్లి కి చెందిన పాలగిరి మక్బుల్ 34 గురువారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీ మీద పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేరకు దీన్ని మీద పల్లికి చెందిన మక్బుల్ ట్రాక్టర్ తో రాయితోలి జీవనం సాగించేవాడు. గురువారం తన ఇంటి దగ్గర ట్రాక్టర్ ట్రాలీ లిఫ్ట్ సరిగా పని చేయలేదని లిఫ్ట్ సగము పైకి లేచి ఆగిపోవడంతో లిఫ్ట్ పైప్ రిపేర్ చేసుకుంటుండగా లిఫ్ట్ ఒకసారి గా కిందికి పడడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిపారు . మృతుడికి భార్య ,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం బోరున విలపిం చారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబీకులు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పాస్ పోర్ట్ పోయింది

కోడూరు మండలం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీలోని సమతానగర్ కు చెందిన వల్లెపు భాగ్యలక్ష్మి పాస్ పోర్ట్ నెంబర్ J9808485 నెంబర్ గల పాస్ పోర్ట్ తీసుకుని కోడూరు టౌన్ కు ఆటో లో వస్తున్న సమయంలో మార్గ మధ్యంలో పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఫోన్ నెంబర్ 7287968497 కు తెలియజేస్తే వచ్చి తీసుకుంటాము.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు ఎక్కడ?

- పట్టించుకోని అధికారులు
- సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

విశాలాంధ్ర-పీలేరు : వాల్మీకిపు రం మండలంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు కోవడంలో రెవెన్యూ, మైనింగ్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగిరి సాంబశివ ఆరోపించా రు. గురువారం వాల్మీకిపురం లో పార్టీ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ వాల్మీకిపురం మండలంలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా రాత్రి పూట ఇసుకను బైట మండలాలకు తరలించి కోట్లు గడుస్తున్నా రెవెన్యూ , మైనింగ్ పోలీసు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఒకవైపున పత్రికలు కోడై కూస్తున్నా ఇసుకను విచ్చలవిడిగా తెరిపిస్తున్నారని ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా? అని ఆయన అధికారులను ప్రశ్నించారు. బోగంపల్లి రిజర్వాయర్, గంగాదొడ్డి,కూరపర్తి ఇతర,గ్రామాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని అధికారులు ఇసుక మాఫియాపై, మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో రైతులను,ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్,షఫి, సద్దాం, సిద్దార్థ్, కార్తీక్ పాల్గొన్నారు.

చిన్నారులలో సృజనాత్మకత అవసరం

- పీలేరు గ్రంథాలయాధికారి అమరనాథ్

విశాలాంధ్ర-పీలేరు : చిన్నారులలో సృజనా త్మకత ఎంతో అవసరం అవుతుం దని గ్రంథా లయ వారోత్స వాల సందర్భంగా పీలేరు గ్రంథాలయ అధికారి అమర నాథ్ పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వేసవి సెలవుల్లో ప్రతి ఏడాది గ్రంథాలయ వారోత్స వాలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో చిన్నారులకు ఈ వేసవి శిక్షణ శిబిరాలు గ్రంథాలయాల్లో ఎంతో ఉపయోగంగా ఉంటాయని ఆయన తెలిపారు. సాధారణంగా వేసవి సెలవులు వచ్చాయి అంటే పిల్లలలో చదువుపై శ్రద్ధ తగ్గించుకోవడమే కాకుండా ఆటల విడుపులలో వారు కొనసాగించుకుంటున్నారని ఈ తరుణంలో గ్రంథాలయాలు వేసవి శిక్షణ శిబిరాలతో వారు సృజనాత్మకతకు బీజం పోసినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ఈనెల 8న ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు జూన్ 11వ తేదీ వరకు తమ గ్రంథాలయాల్లోనే వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా పీలేరు లోని గ్రంథాలయంలో ప్రస్తుతం చిన్నారులకు డ్రాయింగ్,చెస్ క్యారమ్స్, సంగీతం, శాస్త్రీయ నృత్యం, కబాడీ, కథలు రాయడం చెప్పడం వంటి అనేక అంశాల్లో ఆయా రంగాలలో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పిస్తున్నామని ఆయన తెలిపారు. పిల్లలు కూడా అధిక శాతముగా వచ్చి తమ గ్రంథాలయాలలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుండి రాత్రి 7 వరకు తమ గ్రంథాలయాలోని శిక్షణ శిబిరంలో పాల్గొని వారు ఆనంద ఉత్సవాలను వెలిపించుకుంటున్నారని తెలిపారు. చిన్నారులకు చిన్ననాటి నుండే స్పోకెన్ ఇంగ్లీష్ లో కూడా పట్టుత్వం సాధించాలన్న తపనతో పలువురు ప్రభుత్వ ఇంగ్లీష్ ఉపాధ్యాయులను సంప్రదించి వారి ద్వారా సులభతరంగా ఇంగ్లీష్ పాఠాలు చెప్పిస్తున్నామని తెలిపారు. ఎటువంటి రుసుము లేకుండా కేవలం విద్యార్థుల సంపూర్ణ వికాస అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుంటున్నారని అమరనాథ్ తెలిపారు.

మహిళా రెజ్లర్ల పై లైంగిక దాడి దేశానికి అగౌరవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజు భూషణ్ ను అరెస్టు చేయాలని, తమకు న్యాయం చేయాలని దేశ రాజధాని లో ఆందోళన చేస్తున్న వారి పై మోడీ ప్రభుత్వం తీరు దేశానికి అగౌరవమని సి. ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు తెలిపారు. ప్రజా సంఘాలు జాతీయ కమిటీల పిలుపుమేరకు ప్రభుత్వ బాలుర కళాశాల వద్ద ఆటస్థలంలో వాలీబాల్ మరియూ కబడ్డీ క్రీడాకారుల తో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీ ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలాగా రెజ్లర్ల మహిళా క్రీడాకారులు బంగారు కాంక్ష పథకాలను ఒలంపిక్ టిక్కో ఒలంపిక్ లో సాధిస్తుంటే వారికి అండగా నిలవాల్సిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ బిజెపి ఎంపీ కంచె చేను మేసినట్లు కాపాడాల్సిన అధ్యక్షుడే వారే లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే వారి సమస్యలను ఎవరు పరిష్కరించాలని ప్రశ్నించారు. క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారి పైన చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్. ఐ నాయకులు నరేష్, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతోనే ఉపాధి అవకాశాలు: కౌన్సిలర్

యువతకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర -రాజంపేట: సాంకేతిక విద్యతోనే యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చని కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి పెంచలయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రాజంపేట లోని నాక్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో 30 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మూడు నెలల పాటు ఉచిత ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణలో పాల్గొన్న యువకులకు శిక్షణ పూర్తయిన సందర్భంగా సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ , యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా యువత సాంకేతిక విద్య ద్వారా ఉపాధి పొందేందుకు కృషి చేయాలనీ తెలియజేశారు . శిక్షణ పూర్తి చేసుకున్న 30 మందికి సర్టిఫికెట్స్ తో పాటుగా వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయుటం జరిగింది. యువతీ, యువకులు స్కిల్ హిబ్స్ ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని , ఉపాధి పొంది తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, న్యాక్ అడిషనల్ డైరెక్టర్ శ్రీ రాకేష్, మరియు ఇన్స్టక్టర్

జి. శంకరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను, పాఠశాల యాజమాన్యంను సన్మానంను పకడ్బందీగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎస్ఎస్ సి పరీక్షల్లో టాపర్ లుగా నిలిచిన విద్యార్థులను, పాఠశాల యాజమాన్యంను సన్మానం చేసే కార్యక్రమాలను ఎంతో పగడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. గురువారం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సంబంధిత కార్యదర్శులు అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఆర్ఐఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ....ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి టాపర్ లుగా నిలిచిన విద్యార్థులను, పాఠశాల యాజమాన్యంను సన్మానం చేసే కార్యక్రమాలను ఎంతో పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎస్ ఎస్ సి పరీక్షలలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి మెరుగైన ఫలితాలు సాధించిన టాపర్ విద్యార్థులను వారి తల్లితండ్రులను, పాఠశాల యాజమాన్యంను సన్మానం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానంలో ఎస్ ఎస్ సీ లో టాపర్లుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందజేయాలన్నారు.

పీలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా నల్లారి కుటుంబం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, నియోజక వర్గం లోని ప్రజల సమస్యల పరిష్కార ధ్యేయంగా నల్లారి కుటుంబం ముందుం టుందని టిడిపి నేత పీలేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆయన టిడిపి శ్రేణులు నేతలు, నాయకులు,, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా నల్లారి కుటుంబాన్ని నమ్ముకొని వచ్చిన ప్రతి ఒక్కరికి తాము అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా భరోసా ఇస్తూ వారి సమస్యలు తమ సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్నా మని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా నల్లారి కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తలకు అభిమానులకు అండగా ఉండడమే కాకుండా ఏ సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. 2024 ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం సృష్టించబోతుందని. పీలేరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురు తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. వైసిపి ప్రజా వ్యతిరేక కార్యకలాపాలన్నీ టిడిపి శ్రేణులు నేతలు నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి చైతన్యపరిచి టిడిపి గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు. పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలోనూ అన్ని గ్రామీణ ప్రాంతాలలోనూ సైతం ప్రతి ఒక్కరికి టిడిపి కార్యకర్తలు కలసి టిడిపి గెలుపుకు దోహదపడాలని ఆయన ఉద్ఘాటించారు.

పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 క్లైములు త్వరగా పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 క్లైములు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి పెండింగ్ లో ఉన్న ఫామ్-6,7,8 క్లైములు, కొత్త రివైజ్డ్ వర్షన్, వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, తదితరులతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ....పెండింగ్ లో ఉన్న ఫామ్-6, 7, 8 క్లైములు త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా రివైజ్డ్ వర్షన్ ఈఆర్ఓ నెట్ 2.0 కు సంబంధించి ఎలాంటి అనుమానాలు, ఉన్న సమస్యలు తెలియజేయాలన్నారు. ఈవీఎంలు ఎక్కడ భద్రపరుస్తున్నారు అనే విషయాలను ఆరా తీశారు. బిఎల్ ఓలు ప్రొఫార్మాలు తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓలు రిజిస్టర్లు నిర్వహణ, సమగ్రంగా ఉండాలని తెలిపారు.

గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాజంపేటలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరం మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ సాధికార అధికారి కె. అబ్సలోమ్ తెలిపారు. గురువారం ఈ మేరకు రాయచోటిలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఖాళీల వివరాలు

1.	3వ తరగతి	- 37
2.	4వ తరగతి	- 24
3.	5వ తరగతి	- 17
4.	6వ తరగతి	- 18
5.	8వ తరగతి	- 06
6.	9వ తరగతి	- 07

ఇతర వివరాలకు నేరుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలవాలని లేదా 9885088024 కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలియపరిచారు.

ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో 60 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణలు ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణలు 30 మంది జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ మరియు 30 మంది జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సుల యందు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణలు పూర్తి అయిన సందర్భంగా శిక్షకులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా డీఆర్డీఏ పీడీ సత్య నారాయణ, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ , యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా యువత సాంకేతిక విద్య ద్వారా ఉపాధి పొందేందుకు కృషి చేయాలనీ తెలియజేశారు . శిక్షణ పూర్తి చేసుకున్న 60 మందికి సర్టిఫికెట్స్ తో పాటుగా వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. యువతీ, యువకులు స్కిల్ హిబ్స్ ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని , ఉపాధి పొంది తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలని కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గణేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మండల పరిధిలోని మల్లూరు గ్రామం గెంగి రెడ్డి గారి పల్లెలో ఉండే ఉల్లిత్తల రమణ షుగర్ వ్యాధితో బాధపడుతూ కాలు తొలగించారు. విషయం తెలుసుకొన్న టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు కార్యకర్తలు ఉన్నారు.

గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు

ఏపీ మహిళా సమాఖ్య

విశాలంగా - రైల్వేకోడూరు : గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలను నిలువు దోపిడీ చేసి కార్పొరేట్ శక్తులకు పెడుతున్నాయని ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఓబులవారిపల్లి మండలంలో పంచాయతీలో ఏపీ మహిళా సమాఖ్య మండల కార్యదర్శి పి నరసమ్మ, సహాయ కార్యదర్శి చిన్నక్క ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి గ్యాస్ సిలిండర్ ఎత్తుకొని తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్యాస్ కన్నా కట్టెల పొయ్యే మంచిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 400 రూపాయలు ఉన్న గ్యాస్ బిజెపి అధికారంలోకి వచ్చాక 1250 రూపాయలు పెంచి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకున్న సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన పేద, బడుగు, బలహీన వర్గాల వారు జీవించలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ పెట్రోల్ డీజిల్ విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ సభ్యులు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి పేదలను ఆదుకోవాలని అన్నారు.

వచ్చే ఎన్నికలు వైసిపికి అంతిమయాత్ర

- రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రమేష్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వచ్చే ఎన్నిక లు వైసీపీకి అంతిమయాత్ర అని రమేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాయచోటి నియోజకవర్గం లో మున్సి పాలిటీ, గ్రామపంచా యతీలో ప్రతి ఒక్క ఇంటి నుండి వస్తున్న సమాధానం ఈ పరిపాలన మాకొద్దు ఇదేం కర్మ మన రాయచోటి నియోజకవర్గానికి అని వారి నోట వినిపిస్తున్న మాట ఇదే అన్నారు రాయచోటిలో ప్రధానంగా మంచినీటి సమస్య బిందె 12 రూపాయలు పెట్టి కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు వెలిగల్లు ద్వారా వచ్చే నీటిని ఎవరు వాడడం లేదని దానిలో పురుగులు ఉండటం వల్ల కేవలం ఒక్క గృహ అవసరాల కోసమే వాడుతున్నామని చెప్పి చాలామంది బాధపడ్డారు ఒకపక్క డ్రైనేజీ సమస్యలు ఒకపక్క చెత్త సేకరించడంలో వైఫల్యం రాయచోటి నియోజకవర్గం లో ఎక్కడ చూస్తే అక్కడ భూకబ్జాలు పేదవారికి ఇచ్చే రేషన్ కార్డులు పింఛన్లు ఇంటి స్థలాల కోసం భారీ ఎత్తున అవినీతి కార్యక్రమాలు కు పాల్పడి లక్షలాది డబ్బు వాలంటీర్ల ద్వారా వసూలు చేయడం జరిగింది అని ప్రజలు బాధపడుతున్నారన్నారు ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ పేరుతో కొట్లాది రూపాయలు దుర్వినియోగం అయిందని అవసరమైన చోట ఎక్కడ కూడా భూగర్భ డ్రైనేజీలు వేయకుండా నివాసితులు లేని చోట నిర్మానుష్యమైన ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీలు క్వాలిటీ లేకుండా వేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ప్రజలు తెలియపరచడం జరిగిందని తెలిపారు కొన్ని వార్డులలో మొత్తం సిమెంట్ రోడ్లను ధ్వంసం చేసి కొద్దిపాటిగా డ్రైనేజ్ వేసి మిగతా డ్రైనేజీ పూర్తి చేయకుండా ఉన్నందువల్ల మురికి నీరు అంతా రోడ్లపై ప్రవహించి వార్డులన్నీ కూడా బురదమయ్యాయని ప్రజలు బాధపడి చెప్పారన్నారు గ్రామాల్లో ప్రధానంగా త్రాగునీరు సంక్షేమ పథకాల కోసం అవినీతికి పాల్పడడం రోడ్లు మురికి కాలువలు నిర్మించకపోవడం వంటి స్పష్టమైన లోపాలను ఎత్తిచూపడం జరిగిందన్నారు మనల్ని అందర్నీ నిరుపేదలుగా చేసిన జగన్తో మన పోరాటమని అన్నారు ఇసుక ఇవ్వకుండా 40 లక్షల మంది జీవితాన్ని నాశనం చేసిన ముఖ్యమంత్రి ఇప్పుడు రాష్ట్రంలో కొత్త కొత్త మద్యం బ్రాండ్లు వచ్చాయని జే బ్రాండ్లు వచ్చాయి అని ఎక్కడ ఫోన్పే ద్వారా గాని గూగుల్ పే ద్వారా గాని డబ్బులు తీసుకోరు 60 రూపాయల మద్యం బాటిల్ ఇప్పుడు 200 రూపాయల అయిందన్నారు జగన్ మద్యంతో పేద ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్నారు నాలుగేళ్ల జగన్ పాలనలో అభద్రత అన్ని బాదుడే బాదుడు నిత్యవసర. వస్తువులు పెరగడానికి కేంద్రం కారణ మని తప్పుడు మాట చెప్పుకుంటూ దేశంలోనే ఎక్కువ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిన రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం అన్నారు కౌరవ వధ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్నా రు. అన్నా క్యాంటీన్ పోయిందని చంద్రన్న బీమా లేదు రంజాన్ తోఫా లేదు ఎస్సీలకు బీసీలకు ఒక పైసలు డబ్బు రాలేదని మళ్లీ పేదల మనుషులము అంటారు వైసిపి నాయకులు అని రమేష్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు ఆర్టీసీ రేట్లు కరెంటు చార్జీలు ఇంటి పన్నులు పెరిగాయి ఒక కంపెనీ వచ్చిందా ఒక ఉద్యోగం వచ్చిందా ఇలా అయితే జనం ఎలా బతుకుతారని ఇదేం కర్మ మన రాయచోటి నియోజకవర్గానికి అని బాధపడుతున్నారన్నారు ఈ సమస్యలు స్థానికంగా ఉన్న కలెక్టర్లకు మరియు ఉన్నత అధికారులకు తెలియజేసిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు ఇకమీదట సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకం కూడా లేదని రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మండల రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.